క్లుప్తంగా

సాందీపని విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో ఉన్న సాందీపని ఆవాసంలో విద్యార్థులకు దుప్పట్లు, బెడ్ షీట్లను పంపిణీ చేశారు. గురువారం ఆవాసంలోని మహబూబ్‌నగర్ అభివృద్ధి ఫోరం నాయకులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు మున్నూర్ రవి మాట్లాడుతూ ఆవాసంలో ఉన్న విద్యార్థులు చలికి ఇబ్బందులు పడుతున్నారని వారికి దుప్పట్లు బెడ్‌షీట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. తమ ఫోరం ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు మున్నూర్ రవి, మైత్రియాదయ్య, పటేల్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల అర్ధనగ్న ప్రదర్శన



జడ్చర్ల టౌన్: గణతంత్ర దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్రశాఖ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, మారుతి, కిశోర్‌బాబు, రాజేశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



రాజాపూర్: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిధులు లేక గ్రామాల అభివృద్ధికి ఇబ్బందులు ఉండేవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో కావాల్సిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తుడంటతో అభివృద్ధిలో మరింత ముందున్నామని అన్నారు. ముఖ్యంగా రాజాపూర్‌లో ఇప్పటి వరకు రూ.14కోట్లకు పైగా నిధులతో గత నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని అన్నారు. కార్యక్రమంలోఎంపీపీ సుశీల, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నూతన డీఈఓకి సన్మానం



స్టేషన్ మహబూబ్‌నగర్: నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన యాదయ్యను గురువారం వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (పెటాటీఎస్) జిల్లాశాఖ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈఓకు పూలబొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పెటాటీఎస్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌గౌడ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రమేశ్‌బాబు, సహ కార్యదర్శి వేణుగోపాల్, పెటాటీఎస్ జిల్లా కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోటూరు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నిరంజన్‌రావు, ఉపాధ్యక్షుడు వడెన్న, రామేశ్వరయ్య, సోమ్లా నాయక్, రాం కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పైలెట్‌కు అవార్డు

నవాబుపేట: 108 వాహనంలో ఉత్తమ పైలెట్‌గా సేవలు అందించిన మండల కేంద్రానికి చెందిన కృష్ణకు ఉత్తమ అవార్డు గురువారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ అవార్డును గణతంత్ర వేడుకల్లో అందించారు. ఈ సందర్భంగా ఆయనను 108 వాహన సిబ్బంది, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

జైహింద్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లాలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రంతోపాటు దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణతో ర్యాలీలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



హన్వాడలో జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



పీయూలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్



భూత్పూర్‌లో తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు



న్యూరిషి స్కూల్‌లో వివిధ వేషధారణలో విద్యార్థులు



దేవరకద్రలో చిన్నారుల ప్రదర్శన



మిడ్జిల్‌లో దేశ నాయకుల వేషధారణలో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు



ఆదిత్య పాఠశాలలో ..



ధర్మాపూర్‌లో ఉపాధ్యాయులకు సన్మానం



భగీరథకాలనీలో గణతంత్ర వేడుకల్లో చిన్నారులు



జేపీఎన్‌సీ కళాశాలలో..



మూసాపేటలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్‌లో..



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎంఐఎం నాయకులు



నవాబుపేటలో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు



గణతంత్ర వేడుకల్లో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు..



అప్పంపల్లిలో వివిధ వేషధారణలో విద్యార్థుల ర్యాలీ



లుంబిని పాఠశాలలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యాయులు



రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి



పేరూర్‌లో కరోనా ఫ్రంట్ వారియర్స్‌కు సన్మానం



జాతీయ జెండాను ఎగురవేస్తున్న డాక్టర్ సరోజనమ్మ



పీఏసీఎస్ వద్ద జెండా ఎగరవేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



పాతపాలమూరులో జెండావిష్కరణలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్



మహమ్మదాబాద్ ఏటీఆర్ పాఠశాలలో దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు

'హాత్ సే హాత్ జోడో'తో పూర్వ వైభవం

నవాబుపేట: రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దేపల్లిలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల డిమాండ్ మేరకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకులు ఆగం చేశారన్నారు. ప్రజలకు కావాల్సిన ఇళ్లు తదితర పథకాలతో వైఎస్ పాలన మాదిరిగా తీసుకొచ్చేలా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన వివరించారు. తాజాగా చేపట్టిన హాత్‌సే హాత్‌జోడో యాత్రలో ప్రతి గడపకు వెళ్లి అండగా ఉంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్ల రవి, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జహీర్, ఎంపీటీసీ రాంచంద్రయ్య, రాజేష్, షబ్బీర్, ఖాజా, వెంకటేష్, శ్రీనువాస్, శ్రీహరి, రమేష్, అజహర్, మైనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



దేపల్లిలో హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభిస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్ర శేఖర్

రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

హన్వాడ: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్నెంకొండ (ధర్మాపూర్) గురుకుల పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్నా మండల కేంద్రానికి చెందిన శ్రీను మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య అన్నారు. మూడంతస్తుల నుంచి కిందపడిన రక్తం, గాయాలు, దెబ్బలు తగిలినట్లు లేవని ఆయన ఆరోపించారు. విద్యార్థి మృతికి కారకులైన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంత్రి చెన్నకేశవులు, జిల్లా అధ్యక్షుడు గుంత లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు దర్పల్లి బాలకృష్ణ ఉన్నారు.

నిరుపేదలను ఆదుకోవడంలో వైఫల్యం

అడ్డాకుల: నిరుపేదలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని శాఖాపూర్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతమైందన్నారు. ఫిబ్రవరి 6 నుంచి గ్రామాల్లో హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు శకుంతల, జగదీశ్వర్, లక్ష్మీనారాయణ, బుచ్చన్నగౌడ్, శరత్‌రెడ్డి, సుధాకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



శాఖాపూర్‌లో ప్రజలను చైతన్యం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి

వాలీబాల్ టోర్నీ విజేత షాద్‌నగర్

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలీలో రెండు రోజులపాటు జరిగిన తెలంగాణ అమరవీరుల స్మారక జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నీలో గురువారం రాత్రి ముగిసింది. వాలీబాల్ టోర్నీలో విన్నర్‌గా షాద్‌నగర్ జట్టు, రన్నరప్‌గా రామయ్యబౌలీ జట్టు, తృతీయ స్థానంలో ఆవంచ జట్టు నిలిచాయి. ఈ టోర్నీ ముగింపు వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజర్ మతీన్‌వుర్ రహెమాన్, జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు అన్వర్‌పాష, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజు, శరత్‌బాబురెడ్డి, సయ్యద్ సుల్తాన్, మేరాజ్, వినోద్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు..

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని అబ్దుల్‌ఖాదర్‌షా ఉర్సు ఉత్సవాల సందర్భంగా గురువారం రాత్రి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో పూలు, చాదర్లు సమర్పించి ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దర్గా ముతవల్లీ అబ్దుల్ జమీర్ ఖాద్రీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

స్టేషన్ మహబూబ్‌నగర్: వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని గురువారం స్థానిక వీరన్నపేటలోని శ్రీసరస్వతీ శిశు మందిరంలో సరస్వతీ మాతకు వాసవీ, వనితా క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించి బాలబాలికలకు పలకలు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు వలకొండ చంద్రశేఖర్, కోశాధికారి గుబ్బ రాంచంద్రయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి ఎదిరే రాధిక, కోశాధికారి లావణ్య, శిరీష, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: వసంత పంచమి పురస్కరించుకుని గురువారం స్వామినారాయణ గురుకుల పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు, డైరెక్టర్ అక్షరభగత్, కల్లేష్‌భగత్‌లు విద్యార్థులను ఆశీర్వదించారు. బాదేపల్లి, కావేరమ్మపేట సరస్వతిశిశుమందిరాల్లోనూ వసంతపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న సభ్యులు

రాచాలలో అక్షరాభ్యాసం..

అడ్డాకుల: మండలంలోని రాచాలలో వెలిసిన సర్వసతీదేవి ఆలయంలో గురువారం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకుని పండితుడు చంద్రశేఖర్‌స్వామి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ప్రత్యేక పూజలు చేశారు. బాసర సరస్వతీ ఆలయానికి వెళ్లలేని వారు తమ పిల్లలకు స్థానిక సరస్వతీదేవి ఆలయంలో అక్షరాభ్యాసం చేయిస్తుంటారు.

'మనువాద రాజ్యాంగాన్ని తేవాలని కుట్ర'

మహబూబ్‌నగర్ రూరల్: దళిత బహుజన ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని దేశంలో ఉన్న అగ్రకుల మనువాదులు రాజ్యాంగాన్ని మార్చి కొత్త మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని కుట్ర జరుగుతుందని మాలల చైతన్య సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మూలె కేశవులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ కుల వివక్షత పునరావృతం కాకుండా అణగారిన వర్గాలు రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, కాంతారావు, సునీల్, విష్ణు, కర్ణ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు